Adfactors Public Relations
Knowledge-driven communications

**PUBLICATION NAME** : Sakshi
**CITY WHERE IT APPEARED** : HYDERABAD
**DATE** : 05/04/10
**SUBJECT** : MSN Labs
**PAGE NO** : 13.

## అవార్డులకు ఎంపికైన కంపెనీలు..

| కంపెనీ/వ్యక్తి | అవార్డు పొందిన అంశం |
|---|---|
| చైతన్య ప్యాకేజింగ్స్-గుంటూరు | పారిశ్రామిక ఉత్పాదకత |
| సౌభాగ్య అమినో ఇన్‌పుట్స్ | అన్ని రంగాల్లో ఉత్తమ పనితీరు |
| కేశోరామ్ సిమెంట్-కరీంనగర్ | కార్మిక సంక్షేమం |
| ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్ | పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ) |
| ఇన్‌ఫ్రానిక్స్ సిస్టమ్స్ | ఆర్అండ్‌డీ(చిన్న తరహా పరిశ్రమలు) |
| నవ భారత్ వెంచర్స్(2 అవార్డులు) | ఎగుమతుల్లో ఉత్తమ పనితీరు, గ్రామీణాభివృద్ధి |
| బయోకెమికల్ అండ్ సింథటిక్ ప్రొడక్ట్స్ | ఎగుమతుల్లో ఉత్తమ పనితీరు (స్మాల్ స్కేల్) |
| టాటా ప్రాజెక్ట్స్ | ఉత్పత్తుల నవకల్పన |
| జెటాటెక్ ఇండస్ట్రీస్-సికింద్రాబాద్ | ఉత్పత్తుల నవకల్పన (స్మాల్‌స్కేల్) |
| శ్రీ బయోటెక్ | మార్కెటింగ్ |
| పూల్లా కెమికల్స్ | ఖాయిలా పరిశ్రమ పునరుద్ధరణ |
| ప్రగతి గ్రీన్ మీడోస్ అండ్ రిసార్ట్స్ | పర్యావరణ నిర్వహణ |
| డా.ఎస్.చంద్రశేఖర్-డి.డైరెక్టర్, ఐఐసీటీ | ఉత్తమ శాస్త్రవేత్త |
| ఆర్తీ పాటిల్-ఎండీ, ఐకాన్ యాక్సెసరీస్ | ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్త |
| జి.నగేష్ బాబు-ఆర్టిఫిషల్ లింబ్స్ టెక్నీషియన్ గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్-విజయనగరం | వికలాంగ వ్యక్తి స్వావలంబన యత్నం |
| 7సీస్ టెక్నాలజీస్ | ఉత్తమ ఐటీ కంపెనీ |
| వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం-తూ.గో. | సామాజిక ప్రభావం కలిగిన కొత్త ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తి |

# నేడు ఫ్యాప్సీ అవార్డుల ప్రదానం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) వార్షిక అవార్డులను సోమవారం ప్రదానం చేయనున్నారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన రాష్ట్ర కంపెనీలకు ఫ్యాప్సీ ఏటా అవార్డులను ప్రదానం చేస్తోంది. ఆర్థిక, సామాజిక, సైంటిఫిక్ డెవలప్‌మెంట్‌లకుగాను ఇండివిడ్యువల్స్, కార్పొరేట్, ఇనిస్టిట్యూషన్స్ (భారీ, మధ్యతరహా, చిన్నతరహా)కు అవార్డులను అందిస్తున్నారు. ఆదివారం ఇక్కడ ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో 2008-09 సంవత్సరానికిగాను 18 అవార్డులను ప్రకటించారు. ఇందులో మూడు అవార్డులను వ్యక్తిగత ప్రతిభకు గాను ఫ్యాప్సీ ఎంపిక చేసింది. సోమవారంత (నేడు) జరగనున్న ఫ్యాప్సీ 92వ వార్షిక సమావేశాల సందర్భంగా విజేతలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.రోశయ్య చేతుల మీదుగా అవార్డులను అందించనున్నట్లు ఫ్యాప్సీ ప్రెసిడెంట్ కె.హరిశ్చంద్రప్రసాద్ వెల్లడించారు. అవార్డుల కోసం మొత్తం 69 ఎంట్రీలు రాగా, 18 ఎంట్రీలను అవార్డులకు ఎంపిక చేశారు. 2008 మార్చి31 నాటికి కంపెనీ ఆర్థిక ఫలితాలను అవార్డుల ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు అవార్డ్స్ కమిటీ కో-చైర్మన్ కె.ఎల్.కె.ప్రసాద్ తెలిపారు.


సమావేశంలో కె.హరిశ్చంద్రప్రసాద్

Adfactors PR Pvt Ltd 302, Dega Towers, Above Digital Shoppy, Rajbhavan Road, Somajiguda, Hyderabad - 500 082. Tel.: 040-66103103 Telefax: 040-66106106
Head Office : Shalaka, Maharshi Karve Marg, Cooperage, Mumbai 400021 Tel: +91 22 22813565 Fax: 22813569 www.adfactorspr.com